02ATP27_02ATP27.qxd 09-08-2023 PM 10:53 Page 1



## పుంగనూరు, అంగళ్లు ఘర్షణలకు అసలు కుట్ర దారులు జగన్, పెద్దిరెడ్డి ఎస్పీ రిశాంత్‌రెడ్డినే కారణం

### - టీడీపీ నేత ఉన్నం హనుమంతరాయ చౌదరి


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మరికొంత మంది తెలుగు దేశం పార్టీ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నంహనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జు న, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి ముఖ్యమంత్రి జగన్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఉన్నం మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రాజెక్టు లకు నిర్లక్ష్యం చేసిందని వాటిని ఎండగడుతూ తెలుగుదేశ జాతీయ అధ్యక్షు లు నారా చంద్రబాబునాయుడు చేపట్టి ప్రాజెక్టుల సందర్శన యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా అంగళ్లు, పుంగనూరులో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్త లపై పోలీసులు తప్పుడు కేసులు బనాయించి వాళ్లను అరెస్టు చేయడం వాళ్లను భయభ్రాంతులకు గురిచేయడమే జరుగుతోందని, సంఘటన జరిగిన 5 రోజుల తర్వాత పోలీసులు నారా చంద్రబాబునాయుడుపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టకుండా అడ్డుకోవడం, వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్.జి. శివకుమార్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మస్‌వలి, కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షులు గొల్ల వెంకటేషులు, అనంతపురం పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు వైపి రమేష్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి లక్ష్మినారాయణ, మాజీ ఎంపిపి రాయల శ్రీనివాసులు, మాజీ సర్పంచు గాజుల శ్రీరాములు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, అక్కమ్మ గార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, మల్లిపాల్లి నారాయణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు


గాయపడిన వ్యక్తికి చికిత్స అందిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలోని బోయలపల్లి నుంచి ప్యాసింజర్స్‌ని ఎక్కించుకుని వస్తున్న ఆటో కళ్యాణదుర్గం పట్టణంలోకి రాగానే మోడల్ స్కూల్ వద్ద పంది అడ్డు రావడంతో ఆటో బోల్తా పడింది. ప్రయాణికుల్లో ఒక విద్యార్థి భానుచరణ్‌కి, పవన్‌కి ఒక సచివాలయ ఉద్యోగి, ఎఎన్ఎంకి తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నులిపురుగుల నివారణ దినోత్సవం కొరకు అంతా సిద్ధం

### - వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్

**బ్రహ్మసముద్రం, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం జరిగే ఆల్ బెండజోల్ మాత్రల పంపిణీకి సిబ్బంది అంతా సిద్ధంగా ఉన్నట్లు వైద్యాదికారి డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లోను, అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులు, పాఠశాలకు వెళ్లని వారు మొత్తం 11353 మంది పిల్లలకు మాత్రలు వేయడానికి వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఉపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. మధ్యాహ్న భోజనం తర్వాత ఈ కార్యక్రమం ఉంటుందని పిల్లలు ప్రతి ఒక్కరూ హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

## గుండెపోటుతో హోంగార్డ్ హఠాన్మరణం

- భౌతికయానికి నివాళులర్పించి జిల్లా ఎస్పి శ్రీనివాసరావు మరియు పోలీసు సిబ్బంది
- మృతుని కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎస్పి భరోష
- అంత్యక్రీయలకు పోలీస్ శాఖ నుంచి ఆర్థిక సహాయం



మృతిచెందిన హోంగార్డు మారెన్న (ఫైల్ ఫోటో), నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పి శ్రీనివాసరావు


మృతుని కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న జిల్లా ఎస్పి

**కంబదూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండలంలోని అండేపల్లి గ్రామానికి చెందిన హోమ్ గార్డ్ మారెన్న (40) రాయదుర్గం పట్టణంలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మంగళవారం రాత్రి హఠాన్మరణం చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామమైన అండేపల్లికి బుధవారం తెల్లవారుజామున తీసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, కళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు ఆ గ్రామానికి వెళ్లి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడు హోంగార్డు మారెన్న కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించి, పోలీసు శాఖ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంత్యక్రియలకు తగిన అర్థిక సహాయాన్ని ఎస్పి రూ 10వేల రూపాయలను చెక్కు రూపంలో అందజేశారు. హోంగార్డు మృతిపై కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది కన్నీటి పర్యాంతమయ్యారు. సిఐ శ్రీనివాసులు, ఎస్ఐలు రాజేష్, సుధాకర్, పోలీసు సిబ్బంది ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. తుదివీడ్కోలు పలుకుతూ స్వగ్రామం అయిన అండే పల్లిగ్రామంలో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్యనాగమణి, ముగ్గురు కూతుర్లు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం తమను అదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న దీపికావేణు

**హిందూపురం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలోని 3వవార్డులో దాదాపు 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు బుధవారం భూమిపూజ చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద విడుదలైన నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, మున్సిపల్‌వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, కౌన్సిలర్లు లక్ష్మీమహేష్, నాగరాజు, ఆసీఫ్, శివ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూతుస్థాయి అధికారులకు శిక్షణ


మాట్లాడుతున్న జెసి

**హిందూపురం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 253 బూతుస్థాయి అధికారులకు జాయింట్ కలెక్టర్ --- శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఆరోగ్యకరమైన ఎలక్ట్రోరల్ లిస్టును రూపొందించుకోవాలని సూచించారు. ఓటరుకార్డులో మార్పులు, చేర్పులు, కుటుంబసభ్యులు అంతా పోలింగ్ స్టేషన్‌లో వుండే విధంగా ప్రక్రియ రూపొందించాలని బిఎల్ఎ, బిఎల్ఒలు కలిసి ఇంటింటి సర్వే పకడ్బంధీగా నిర్వహించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. మృతి చెందిన వారిని ఓటరు జాబితా నుండి తొలగించాలని తెలిపారు.

## జెఇఇ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ




**హిందూపురం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** హిందూపురం పట్టణానికి చెందిన ఇంజనీర్ ప్రసాద్, లావణ్య దంపతుల కుమారుడు కౌస్తుబ్ జెఇఇ మెయిన్స్‌లో ప్రతిభ చాటాడు. 96 శాతంతో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ డిజైనింగ్ అండ్ మానిఫాక్చరింగ్ కర్నూల్‌లో ఇంజనీరింగ్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా కౌస్తుబ్ 10వతరగతి వరకు స్థానిక ఎల్ఆర్‌జి విద్యాలయంలో, ఇంటర్మీడియట్ హైదరాబాద్ నారాయణలో చదివాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పలువురు అభినందించారు.

## ప్రవేశాల ప్రక్రియలో జాప్యం ఎందుకు

**హిందూపురం టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియలో ప్రభుత్వం జాప్యం ఎందుకు చేస్తోందంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తామని ఆర్భాటాలు పలికి అడ్మిషన్లు ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. 10వ తరగతి పరీక్షా ఫలితాలు వచ్చిన 5 రోజులకే పాలిసెట్ అడ్మిషన్లు ప్రారంభించాలన్నారు. పాలిసెట్ ద్వారా లక్ష 41 వేల మంది దరఖాస్తు చేసుకోగా దాదాపు లక్ష 20 వేల మంది ఉత్తీర్ణులయ్యారని నేటికి 75 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిసో _ందన్నారు. అడ్మిషన్లు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోకుండా రెండు నెలలకుపైగా నిర్లక్ష్యం చేయడం తగదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెబ్ ఆప్షన్ వారంలోగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్షకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ


ఎరువులు దుకాణాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**లేపాక్షి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలో బుధవారం మారుతి ఏజెన్సీస్, భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల దుకాణాలను బుధవారం కదిరి వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా బిల్ బుక్కులు, ఇన్‌వాయిస్ లైసెన్స్‌లు, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ముఖ్యంగా ఫారం "0"లో జతపరిచిన ఎరువులను మాత్రమే విక్రయించాలని, ఎంఆర్‌పి ధరలకు అమ్మకాలు జరపాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎరువులు రైతులకు అందుబాటులో వుంచాలని ఆయన డీలర్లకు సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయాధికారి శ్రీలత, ఎఇఓ పుష్పలత, విఎఎ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో రేషన్‌షాప్ డీలర్ మృతి


మృతి చెందిన డీలర్ నరేష్

**లేపాక్షి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన రేషన్‌షాప్ డీలర్ నరేష్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. నరేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు వున్నారు. విషయం తెలుసుకున్న మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు వసుంధర, మంజునాథ్, శ్రీరామ్‌రెడ్డి, అంబికా లక్ష్మినారాయణ, ఎంహెచ్ రామాంజి, తదితరులు నివాళులు అర్పించి ఆయన కటుంబసభ్యులను పరామర్శించారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు


రికార్డులను పరిశీలిస్తున్న సహాయ వ్యవసాయ సంచాలకులు

**చిలమత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలోని ఎరువులుదుకాణాలను సహాయ వ్యవసాయసంచాలకులు ఎస్.సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మండలంలోని కోడూరు తోపులోని ఎరువుల దుకాణాల్లో వున్నటువంటి ఎరువుల బ్యాగులను తనిఖీ చేశారు. అదేవిధంగా సంబంధిత స్టాకు వివరాలను తనిఖీ చేసి 37,100 రూపాయల విలువగల 4.12 మెట్రిక్‌టన్నుల ఎరువులు డిటెన్షన్ చేయడంజరిగింది. రైతులకు అవసరంవున్న మేరకు మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడిని గద్దె దింపండి...దేశాన్ని కాపాడండి...- సిఐటియు నిరసన


నిరసన తెలుపుతున్న సిఐటియునాయకులు

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 09, ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడిని గద్దె దింపండి... దేశాన్ని కాపాడండని... నినది స్తూ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న పోస్టల్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం కేంద్ర కమిటీ పిలుపుమేరకు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రంలోని పోస్టల్ కార్యాలయం ముందు సిఐటియయు నాయకులు ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్‌లు మాట్లాడుతూ, నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు తీరని నష్టదాయంగా ఉన్నాయన్నారు. గతంలోఉన్న 44కార్మిక కట్టాలను యధావిధిగా కొనసాగించాలని, దేశ వ్యాప్తంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించరాదని, కార్మికులందరికీ సాంఘిక భద్ర కల్పించి పింఛన్ సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని, ఉపాధి హామీ క్రింద రోజు 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజుల పనిదినాలు కల్పించాలని, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, వ్యవసాయ రైతులు, కౌలు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, ఆటో వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి పేడపల్లి బాబా, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పైపల్లి గంగాధర్, ఓబులేసు, శివ, నారాయణ స్వామి, సిద్దు, శివ తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ వద్ద రైతుల నిరసన


నిరసన తెలుపుతున్న రైతులు

**కొత్తచెరువు, ఆగస్టు 09, ప్రభాతవార్త :** లోవోల్టేజి సమస్యల వల్ల తమ పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ అధికారులకు ఎన్ని మార్లు చెప్పినా ప్రయోజనం లేకపోయిందని, చివరకు ఎమ్మెల్యే ఆదేశాలు ఊడా బేఖాతారయ్యాయని ఆరోపిస్తూ మండల పరిధిలోని కేశాపురం గ్రామానికి చెందిన రైతులు బుధవారం కొత్తచెరువు విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, లోవోల్టేజివల్ల చాలా మంది రైతుల మోటార్లుకాలిపోయాయని, కేశాపురం ఫీడర్‌లో చెన్నేకొత్తపల్లి, బుక్కపట్నం మండలాలకు చెందిన గంగినేపల్లి, ధూపంపల్లి, ఎర్రపల్లి, సిద్ధరాంపురం తదితర గ్రామాలకు చెందిన రైతుల వ్యవసాయ మోటార్లకు కూడా ఈ ఫీడర్‌నుండే విద్యుత్‌సరఫరా చేస్తుండడంతో సమస్య తలెత్తుతున్నట్లు తెలియజేశారు. దీంతో తరచూ మోటార్లు కాలిపోతుండడంతో తాము సాగుచేసిన వేరుశనగ, మొక్కజొన్న తదితరపంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, కావున తమ గ్రామానికి చెందిన ఫీడర్ నుండి ఇతర మండలాలకు చెందిన గ్రామాలను ఈ ఫీడర్ నుండి తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ అధికారులు ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాము ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ నిరసనలో రైతులు సి.పెద్దా రెడ్డి, జి.రాము, గాండ్ల నాగిరెడ్డి, పి.మంజు, వై.పవన్‌కుమార్, వి.రాజశేఖర్ రెడ్డి, గంగరాజు, హనుమంతరెడ్డి, బి.నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలి

### -ఎన్ఆర్ఇజిఎస్ పిడి రామాంజినేయులు


పైలాన్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, ఆగస్టు 09, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి... నాదేశం... అనేనినాదంతో దేశంకోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని ఎన్ఆర్ఇజిఎస్ పిడి రామాంజినేయులు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బుధవారం ఉదయం నాభూమి .... నాదేశం... కార్యక్రమంను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పిడి రామాంజినేయులుతో పాటు తహశీల్దార్ రామాంజినేయ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిల సందేశం మేరకు స్వతంత్ర సమరయోధులు, వారి కుటంఉబాలు, అమరవీరులైన సైనికులు తదితరులు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 9వ తేది నుండి 14వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేవారు. ప్రభుత్వ కళాశాల ఆవరణంలో నాభూమి నాదేశం... నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం అను నినాదంతో నిర్మించిన పైలాన్‌ను ఆవిష్కరించి పంచ్‌ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాలలో విద్యార్థులతో కలసి మొక్కలునాటారు. స్వచ్ఛమైన గాలి, నీరు భావితరాలకు అందిద్దామని, పుడమి తల్లిని కాపాడుకుందామని, విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్క విద్యార్థి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో దేశం కోసం దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధానాగరాజు, పంచాయతీ కార్యదర్శి గోపాల్, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నా దేశం మా భూమి తల్లికి వందనం

**రొద్దం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎంపిటిఓ కార్యాలయ ఆవరణంలో నాదేశం మాభూమి తల్లికి వందనం అనే కార్యక్రమము జరిగింది. ఈ కార్యక్రమంలో భారత దేశంను శత్రు దేశాల భారినుండి కాపాడి దేశ సరిహద్దులలో పహార కాస్తూ శత్రువుల దాడి చేస్తే వారిని తరిమి కోట్టి తన ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పిస్తూ ప్రాణాలను పోగోట్టుకున్న వీర జవానులకు జోహార్లు అర్పించి వారిని స్మరణ చేసుకోని వారి త్యాగాలను వారి ధైర్య సాహసాలను బావి తరాలు గుర్తించు కోవాలని కోనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛ ఆధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సర్పంచ్ రూపా, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జెట్టి మారుతిరెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యదర్శి రాజగోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్, ఏపాఎం రషీద్, విశ్వనాథ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరుబయటే మధ్యాహ్నం భోజనం తయారు


ఆరుబయటే భోజనం చేస్తున్న విద్యార్థులు

**బ్రహ్మసముద్రం, ఆగస్టు 9ప్రభాతవార్త :** మండల పరిధి లోని వేపులపర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతకొన్ని ఏళ్లుగా ఇదేవిధంగా ఆరుబయట మధ్యాహ్న భోజనం ఆరుబయటే తయారు చేస్తుంటే అధికారులు కానీ, స్కూల్ కమిటీ చైర్మన్‌లు, కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు, ఆరుబయట భోజన చేయుట వలన దుమ్ము, దూళి పడి విద్యార్థులకు జరగరానిది జరిగితే ఎవ్వరు బాధ్యులని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్‌మోహర్‌రెడ్డి నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధి నూతన భావనల నిర్మాణాలు చేపట్టుటకు కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని కాని మన స్థానిక నాయకులు, కానీ అధికారులు కానీ వీటిపై దృష్టి సారించకపోవడం విడ్డూరంగాఉంది. ఇకనైనా అధికారులు స్పందించి మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలో వంట గదులు లేక తీవ్ర ఇబ్బందులకు గురి కాకుండా వంటగదులు నిర్మించి పిల్లల ప్రాణాలు కాపాడాలని పేరెంట్స్ కోరుతున్నారు.

## భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు


భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**బొమ్మనహాల్, ఆగస్టు 9ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నివాసం ఉందు టిడిపి సీనియర్ నాయకుడు కొత్తపల్లి కిష్టప్ప గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుమారుడు మహేంద్ర తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం మృతి చెందిన కిష్టప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాలవ మాట్లాడుతూ.. కిష్టప్ప మృతి టిడిపికి తీరని లోటని, మంచి నాయకుడు, మంచి మనిషి, అందరిని కలుపుకునిపోయే స్వభావం గల వ్యక్తి ఈ రోజు మా మధ్య లేక పోవడం చాలా బాధాకరమని వారు కొనియాడారు. వారితోపాటు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ డీలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసు ఎత్తి వేయాలి

### - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఈ నెల 4న పుంగనూరు, అంగళ్ల వద్ద జరిగిన ఘర్షణల్లో సీఎం జగన్ ఆదేశాల మేరకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించడం పట్ల దుర్మార్గమైన చర్యగా మడకశిర సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ గుండాలు చంద్రబాబునాయుడుపై చేసిన రాళ్ల దాడికి నిరసనగా టిడిపి ఆధ్వర్యంలోనిరసనలు చేపట్టితే ఈ ప్రభుత్వం దోషుల్ని శిక్షిస్తుందని భావించామని, అయితే తిరిగి దాడికి గురైన చంద్రబాబుపైనే కేసు నమోదు చేడానికి ఆయన తీవ్రగా ఖండించారు. తద్వారా ప్రజా స్వామ్యంలో ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తూ అధికార పార్టీ ఆగడాలను అడ్డులేకుండా చేసుకోవడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టివేత


ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసి యజమానిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**మడకశిర టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలో విచ్చల విడిగా ఇసుకను తరలిస్తున్న ఇసుకాసురులపై నిఘా ఉంచి బుధవారం సాయంత్రం ఇసుక ట్రాక్టర్ పట్టుకున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అమిదాలగొంది గ్రామనికి చెందిన ట్రాక్టర్ యజమానిఎలాంటి అనుమతులు లేకుండా ఆమిదాల గొంది నుంచి ట్రాక్టర్‌లో అక్రమ ఇసుక తరలించడంతోపోలీసు సిబ్బంది పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.

## అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి


మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

**బెలుగుప్ప, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇరుపాపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ నాలుగు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులాలు, మతాలు, పార్టీల బేదాలు చూడకుండా అన్ని సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. పుంగనూరు నియోజకవర్గంలోజరిగిన మాజీముఖ్యమంత్రి చంద్రాబునాయుడు చేస్తున్న ప్రాజెక్టుల పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను రెచ్చగొట్టి గొడవలకు దారి తీసే విధంగా కుట్రలు చేస్తున్నారన్నారు. ఈయని 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో గుర్తుకు రాని ప్రాజెక్టులు ఇప్పుడెందుకు గుర్తొస్తున్నాయని ప్రశ్నించారు. ఆనాడు వైఎస్ఆర్ ప్రాజెక్టులను నిర్మించారన్నారు. వాటిని ఇప్పుడు ఆయన కుమారుడు చేస్తున్నారన్నారు. రంగాపురం, దుద్దేకుంట, కోనాపురం గ్రామాలకు బిటి ప్రాజెక్టుకుసంబంధించిన కెనాల్‌కు భూములు అందించిన రైతులకు పరిహారం కూడా రైతుల ఖాతాలకు జమా చేశారని తెలిపారు. అనంతరం అనిమిరెడ్డిపల్లి చెరువు, శ్రీరంగపురం చెరువుకు, గుండ్లపల్లిచెరువుకు, చాపరి చెరువుకు నీరు వస్తే గ్రౌండ్ వాటర్ నీరు వస్తాయని దీని కోసం జగన్‌మోహన్‌రెడ్డికూడా త్వరలో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో నా భూమి నాదేశం


మొక్కలునాటుతున్న డిసిఎంఎస్ చైర్మన్

**తాడిమర్రి, ఆగస్టు 9 ప్రభాతవార్త :** నా భూమి నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం తాడిమర్రిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిడిగల్లు, పిన్నిదరి, ఏకపాదం పల్లి గ్రామాల్లో నాభూమి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి సర్పంచు బాలమ్మ, ఎంపిటిసి లింగమ్మ, లక్ష్మన్నలు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కొండ ప్రాంతాల్లోకూడా విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. నాదేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించి కార్యక్రమ వివరాలను తెలిజేశారు. సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మట్టిదీపాలతో ప్రతిజ్ఞ చేయడం, మొక్కలకు వందనం నిర్వహిస్తామన్నారు. అలాగే వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణ నిర్వహించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ సాయినాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ బేల్దారి రామాంజినేయులు, చిల్లకొండాయిపల్లి మాజీ సర్పంచు అశ్వర్థ, పాఠశాల హెచ్ఎం అరుణ, ఏఓ శర్మ, ఏపిఓ సంజీవరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి రిజ్వానాబేగం, ప్రమీళ, టెక్నికల్ అసిస్టెంట్ ప్రహ్లాద, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో ఎడా పెడా నిధుల స్వాహా..?!

**-కార్యాలయ ఖర్చులు (కంటెన్జెన్సీ) పేరుతో సర్పంచ్ ఖాతాలోకి రూ.81.55 లక్షలు-నిబంధనలకు వ్యతిరేకంగా ఉప సర్పంచ్ ఒక్కరికే రూ.55.23 లక్షల పనులు అప్పగింత-విలేఖరుల సమావేశంలో అంబేద్కర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు గంగాధర్ లోడి ఆరోపణ-విచారణ జరిపి నిధులు రికవరీచేసి సర్పంచ్, కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్-నిధుల దోపిడిపై కలెక్టర్ స్పందించకుంటే చర్యలకోసం కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టీకరణ**

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీలో నిధులను ఎడా పెడా స్వాహా జరిగిన విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన అంబేద్కర్ సిటిజన్స్ ఫోరం (ఏసీఎఫ్) అధ్యక్షులు గంగాధర్ లోడి డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఫోరం సభ్యులు గౌసియా, రాజేష్‌లతో కలిసి ఆయన బ్యాంకు ఖాతా వివరాలతోపాటు వెల్లడించారు. కంటెన్జెన్సీ (కార్యాలయ ఖర్చులు) పేరుతో సర్పంచ్ ఏకంగా 81,55,767 రూపాయలను తన వ్యక్తిగత బ్యాంకు ఖాతా (నంబర్: 35069855200)కు మళ్లించుకున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఉప సర్పంచ్‌కే 55,23,737 లక్షల రూపాయల పనులు కేటాయించినట్లు ఆరోపించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దుచేసి సర్పంచ్‌తోపాటు పంచాయతీ కార్యదర్శి, ఈఓఆర్డీలపై కూడా చర్యలు తీసుకోవాలని వివరాలతోపాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. స్పందన లేకపోతే కోర్టును ఆశ్రయిస్తానని ఆయన వెల్లడించారు. వివరాల్లోకి వెళితే...సమాచార హక్కు చట్టం ప్రకారం ఈ ఏడాది మార్చి 18న తాను ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేయడం జరిగిందని అంబేద్కర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు గంగాధర్ లోడి తెలిపారు. 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాల్లో కార్యాలయపు ఖర్చుల పేరుతో నిబంధనలకు వ్యతిరేకంగా సర్పంచ్ తన సొంత


విలేఖరులకు వివరాలు వెల్లడిస్తున్న అంబేద్కర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు గంగాధర్ లోడి. చిత్రంలో సభ్యులు గౌసియా, రాజేష్

ఖాతాకు ఏకంగా 81,56,000 రూపాయలు జమ చేసుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తాను సర్పంచ్‌గా ఎన్నిక కాకముందు జరిగిన సర్పంచ్ ఎన్నికల ఖర్చును కూడా (రూ.5,26,821) తన ఖాతాలో వేసుకోవడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు పూర్తీ వ్యతిరేకంగా ఉప సర్పంచ్ ఒక్కరికే 55,23,737 రూపాయలు విలువైన పనులు అప్పగించారన్నారు. వీటిలో అత్యధిక పనులు క్షేత్రస్థాయిలో జరుగలేదని తనకు తెలిసిందన్నారు. 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాల్లో 18,00,000 రూపాయలు విలువైన మెటీరియల్‌ను అధికారులు కొనగోలు చేయడం జరిగిందని అయితే వాటి కొనగోళ్లకు సంబంధిత అధికారుల నుండి అవసరమైన ఇండెంట్లు లేవని, టెండరు ప్రకటనలు, వచ్చిన మెటీరియల్‌ను ఎవరు రిసీవ్ చేసుకున్నారో తెలిపే స్టాకు రిజిష్టర్లు లేవన్నారు. వచ్చిన మెటీరియల్‌ను ఎప్పుడు, ఎవరు, ఎక్కడ ఎంత వినియోగించారో తెలిపే పంపిణీ రిజిష్టర్లు, అక్నాలిమెంట్లు కూడా లేవని దుకాణదారుల నుండి ఖాళీ బిల్లులు తీసుకొని తమకు ఎంత కావాలో అంత మొత్తాన్ని అధికారులే వాటిలో రాసుకొని నిధులను దిగమింగారని ఆరోపించారు. గ్రామ సచివాలయాల అద్దె బిల్లుల రూపంలో 8,31,000 రూపాయలను అధికారులు డ్రా చేశారని అయితే ఒక్కోసారి ఒక్కొక్కరి ఖాతాలో అద్దె బిల్లులు జమ చేశారని, సర్పంచ్ కూడా అద్దె బిల్లులు డ్రా చేసుకోవడం జరిగిందన్నారు. ఆయా సంవత్సరాల్లో 64 పనుల బిల్లులను డ్రా చేయగా చిన్న పెద్ద బిల్లులు అన్ని కలిసి దాదాపు 300 వరకు ఉన్నాయని వాటిని కేవలం నలుగురికి అప్పగించడం జరిగిందన్నారు. వీటిలో చాలా వాటికి గ్రామ పంచాయతీ తీర్మాణాలు, ఓచర్లు, వి.డి.సి తీర్మాణాలు, టెండరు ప్రకటనలు, వర్క్ ఆర్డర్లు, కాంట్రాక్టు అగ్రిమెంట్లు లేవన్నారు. సర్పంచ్, కార్యదర్శి ఇరువురూ తమ అధికారాలను దుర్వినియోగం చేసి స్వలాభం కోసం దాదాపు 1.5 కోట్ల రూపాయలు విలువైన 300 చిన్న పెద్ద వర్కులను కేవలం నలుగురు వ్యక్తులకే అప్పజెప్పడం జరిగిందని ఆరోపించారు. ఈ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి బాధ్యులైన అధికారులు, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ 27-03-23న జిల్లా పంచాయతీ అధికారికి వ్రాత మూలకంగా పిర్యాదు చేశానని అయినా ఇప్పటికీ విచారణ జరుపకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తున్నానని స్పందన లేకపోతే కోర్టును ఆశ్రయిస్తానని గంగాధర్ లోడి మీడియాకు వెల్లడించారు.

## బీసీ హాస్టల్ నుంచి పారిపోయిన 7వ తరగతి విద్యార్థి..!

- మంగళవారం అర్ధరాత్రి హాస్టల్‌లో కుటుంబ సభ్యుల ఆందోళన
- అనంతపురంలోని బళ్లారి బైపాస్‌లో విద్యార్థి గుర్తింపు


పారిపోయిన 7వ తరగతి విద్యార్థి యశ్వంత్ (ఫైల్‌ఫోటో)

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పట్టణంలోని ఇందిరానగర్ చివర్లో గల బీసీ బాలుర వసతి గృహానికి చెందిన 7వ తరగతి చదువుతున్న యశ్వంత్ హాస్టల్ నుండి పారిపోయిన విషయం మంగళవారం రాత్రి తీవ్ర కలకలం రేపింది. మా బిడ్డకు ఎక్కడికెళ్లాడంటూ బాలుడి తల్లిదండ్రులు జయలక్ష్మి, శివయ్య వసతిగృహానికి చేరుకొని ఆందోళనకు దిగారు. అయితే బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో అనంతపురంలోని బళ్లారి బైపాస్‌వద్ద కూర్చొనివున్న విద్యార్థిను వారి తల్లిదండ్రులే గుర్తించి ఇంటికి తీసుకెళ్లడంతో కథ సుఖాంతమైంది. వివరాల్లోకి వెళితే...నెలన్నర క్రితం వసతిగృహంలో చేరిన యశ్వంత్ స్థానిక ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం తోటి విద్యార్థులపాటు పాఠశాలకు వెళ్లిన యశ్వంత్ కొద్దిసేపటికే హాస్టల్‌కు తిరిగివచ్చి పుస్తకాలు పెట్టి వెళ్లిపోయాడని చెబుతున్నారు. మధ్యాన్నం తన కుమారుడికి దుప్పటి ఇచ్చిపోవడానికి వచ్చిన తల్లి జయలక్ష్మి హాస్టల్‌లో యశ్వంత్ లేకపోవడంతో విచారించగా ఊరికెళుతున్నానని చెప్పి పోయాడని తోటి విద్యార్థి ఒకరు ఆమెతో చెప్పినట్లు తెలిసింది. దీంతో ఆమె అనంతపురం వెళ్లిపోగా రాత్రైనా యశ్వంత్ ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు, బంధువులు రాత్రి 11 గంటల సమయంలో హాస్టల్ చేరుకొని మా బిడ్డ ఎక్కడికెళ్లాడని ఇంటికి కూడా రాలేదని ఆందోళనకు దిగి వార్డెన్‌కు ఫోన్‌చేసి నిలదీశారు. ఈక్రమంలోనే బాలుడిని వెతుక్కుంటూ వారు ఊరికెళ్లిపోగా అనంతపురంలోని బళ్లారి బైపాస్‌లో అతను కనిపించడంతో ఇంటికి పిలుచుకెళ్లినట్లు తెలిసింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**హాస్టల్ వార్డెన్ వివరణ :** ఈ విషయమై సదరు బీసీ హాస్టల్ వార్డెన్ అరుణను 'ప్రభాతవార్త' ఫోన్‌లో వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ ఉదయం పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు సాయంత్రం 4.30 గంటలకే హాస్టల్‌కు వస్తారని బయట ఏం జరిగిందో తమకెలా తెలుస్తుందన్నారు. విద్యార్థి తల్లి మధ్యాన్నం వచ్చినపుడు బాలుడు పాఠశాలలో లేడన్న విషయం తమకు తోటి విద్యార్థుల ద్వారా తెలిసిందన్నారు. విద్యార్థి హాస్టల్‌లో వార్డెన్‌గా నాకు, ఇతర సిబ్బందికి చెప్పకుండా వెళ్లిపోడానికి తాను ఎలా బాధ్యత వహిస్తానన్నారు. ఏదిఏమైనా విద్యార్థి వారి తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేరడంతో ఊపిరి పీల్చుకున్నామన్నారు.

## తిరుమణి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిభిరం

**పావగడ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** పావగడ తాలూకాలోని తిరుమణి గ్రామంలో ప్రభుత్వ పాఠవాల ఎస్ఎస్ఎల్‌సి 1990-91 గ్రూపు పూర్వపు విద్యార్థులు క లిసి సిద్దంగా ఆసుపత్రి తుంకూరు, బాస్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి బెంగుళూరు, ఆసరా హ్యూమన్టేరియన్ ఫౌండేషన్ పావగడ, శ్రీ సత్యసాయి సేవా ట్రస్టు తిరుమణి వీరి సంయుక్త సహకారంతో శనివారం తిరుమణి గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు ఉచిత ఆరోగ్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల పూర్వపు విద్యారుథలు తెలిపారు.ఈ ఆరోగ్య శిభిరానికి ప్రఖ్యాతిగాంచిన వైద్య నిపుణులైన జనరల్ వైద్యులు, చర్మ రోగ వైద్యనిపుణులు, ప్రసూతి, స్త్రీ రోగ వైద్య నిపుణులు, చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు, ఎముక, కీలు రోగ వైద్యనిపుణులు, కన్ను వైద్య నిపుణులు హాజరవుతారని తిరుమణి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## బడిఈడు పిల్లలపై దృష్టి సారించండి

**- ఎంపిడిఓ మునిస్వామి**

**అమరాపురం,ఆగస్టు 9,ప్రభాతవార్త:** మండలంలో బడియుడు పిల్లలను ప్రతి గ్రామంలో సంబందిత సచివాలయ వెల్ఫర్ అసిస్టెంట్‌లు,వాలంటీర్లు ప్రత్యేకదృష్టి సాధించి వివరాలు సేకరించాలని ఎంపిడిఓమునిస్వామి తెలిపారు.ఆరోవతపగతిను ంచి తొమ్మిదవతరగతివరకు అదేవిధంగా పదవతరగతి పాసై ఇంటర్‌కువెల్లని విద్యార్థులనుగుర్తించి నేటిలోపు పాఠశాలకు,కళాశాలకు హాజరయ్య విధంగా చొరవతీసుకోవాలని ఆయన కోరారు.

## వి.అగ్రహారంలో 12 లారీల ఇసుక సీజ్

**అమరాపురం,ఆగస్టు 9,ప్రభాతవార్త:**

మండల పరిధిలో వి.అగ్రహారం గ్రామం నందు 12లోల్లు డంపింగ్ చేసిన ఇసుకను సెబ్ సిఐ భార్గవరెడ్డికి రాబడిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు అమరాపురం ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.వివరాల్లోకి వెలితే వి.అగ్రహారం గ్రామానికి చెందిన కాంతరాజు,మంజునాథ్‌లు గ్రామం చుట్టు ఉన్న వంకలు,పొల్లా ఉన్న ఇసుకను ఒకే చోట డంపింగ్ చేసుకోని కర్నాటకు తరలించడానికి పిద్దంగా ఉన్నట్లు మడకశిర సెబ్ సిఐకు సమాచారం రావడంతో అమరాపురం పోలీసులు మరియు విఆర్వో సమక్షంలో పరిశీలించి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.ఇందులో ఎఎస్ఐ రామాంజనేయులు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇవిగో ఆధారాలు.. వైసీపీ మద్దతుదారులకు రెండు మూడు చోట్ల ఓట్లు..!

-విలేఖరుల సమావేశంలో టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ -మాజీ ఎమ్మెల్యే వాటిపై కూడా పిర్యాదు చేసివుంటే బాగుండేదని ఎద్దేవా


వైసీపీ మద్దతుదారులకు చెందిన ఓట్లు ఉన్నాయని చూపుతున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కేవలం వజ్రకరూరు మండలం పి.సి. ప్యాపిలి గ్రామంలో ఎవరో ఒక టీడీపీ మద్దతుదారునికి సంబంధించిన ఓట్లు ఉరవకొండలోనూ ఉన్నాయని వైసీపీ నాయకులు గగ్గోలు పెడుతున్నారని వివిధ గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఉరవకొండలోనూ ఓటు కల్గిన వైసీపీ మద్దతుదారుల సమగ్ర వివరాలు తాము వెల్లడిస్తామని అధికారులు వాటిని కూడా తొలగించాలని వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ ఉరవకొండ పట్టణ కన్వీనర్ మాదినేని రామాంజినేయులు తదితరులతో కలిసి మాట్లాడారు. పి.సి.ప్యాపిలికి చెందిన టీడీపీ నాయకుడు నాగేంద్రకు గ్రామంలోని 99 బూత్‌తోపాటు ఉరవకొండలోని 132 బూత్‌లో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని చెప్పారని రెండు ఓట్లు ఉంటే ఒక ఓటు తొలగించడంలో తమకు ఎలాంటి అభ్యంతరంలేదని ఆయన కూడా ఇదివరకే ఫారమ్-7 ఇచ్చారన్నారు. అదే పి.సి.ప్యాపిలిలోని వైసీపీ మద్దతుదారులైన టి.చంద్రమోహన్‌రెడ్డి, పాటిల్ భీమారెడ్డి, పాటిల్ ఆనందరెడ్డి, పాటిల్ పరిమళదేవి, పాటిల్ రవీంద్రరెడ్డి, పాటిల్ మురళీకృష్ణరెడ్డి మరో దాదాపు 25 మందికి 96 బూత్‌తోపాటు ఉరవకొండలోని 132 బూత్‌లోనూ ఓట్లు ఉన్నాయన్నారు. అదేవిధంగా చాబాలలోని 75 బూత్‌తోపాటు ఉరవకొండలోని 112 బూత్‌లో తిరుపాలశెట్టి కుటుంబానికి చెందిన 5 ఓట్లు, ఆ గ్రామ సర్పంచ్ జగదీష్‌కు గ్రామంలోని 77వ బూత్‌తో పాటు ఉరవకొండలోని 118వ బూత్‌లో ఓటు ఉందని వివరించారు. మాజీ ఎమ్మెల్యే 7,500 ఓట్లను తొలగించాలని పిర్యాదు చేసే సమయంలో ఆయన వీటిని కూడా తొలగించాలని పిర్యాదు చేసివుంటే తాము హర్షించేవారమన్నారు. అలా కాకుండా టీడీపీ వారినే టార్గెట్ చేయడం నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధిగా ఆయనకు తగదన్నారు. దొంగ ఓట్లు ఏ పార్టీకు చెందిన వారివి ఉన్నా తొలగించాల్సిందేనని దానికి మేము ఎప్పుడూ సహకరిస్తామని అంతేగాని టీడీపీ మద్దతుదారులు మాత్రమే దొంగ ఓట్లు కలిగి ఉన్నారని చిత్రీకరించే ప్రయత్నం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వన్నూరుస్వామి, మండి ఎర్రిస్వామి, సుంకన్న, పి.రాజేష్, బోయ సుంకన్న, తాజుద్దీన్, టీఎన్ఎస్ఎఫ్ సుధాకర్ పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ రొద్దం మండల కార్యవర్గ సమావేశం


ఎంపికైన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు

**రొద్దం.ఆగస్టు 9,ప్రభాతవార్త:** ఏపిటిఎఫ్ 257 రొద్దం మండల కార్యవర్గ సభ్యుల పదవీ కాలం ముగిసిన సంధర్భంగా బుధవారం మండల ప్రథమిక పాఠశాల రొద్దం నందు సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రొద్దం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు లక్ష్మా నాయక్,అధ్యక్షులు ఎన్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వై.బాలచంద్రమౌలి, ఆడిట్‌కన్వీనర్ ఎ.హరీష్ రావు, ఉపాధ్యక్షులు యు,గోపాల్, ఎం,శ్రీనివాన్,టి.వెంకటేష్, ఎం.గోకుల్,జె.రామాంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు కె.మల్లికార్జున, కృష్ణానాయక్,పి.శ్రీనివాసరావు తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల అధికారిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జవాజి నాగరాజు మరియు ఏపిటిఎఫ్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసులు మరియు ఏపిటిఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపి ఆధ్వర్యంలో ధర్నా

**రొద్దం.ఆగస్టు 9,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన విధులను దారిమల్లించి సర్పంచ్‌ల వ్యవస్థను నిర్వీర్యం చేసి స్థానిక సంస్థల హక్కులు కాలరాసు_ సదరు సర్పంచ్‌లను మరియు ప్రజా ప్రతి నితినిధులను డమ్మిలుగా చేసి అడుకుంటున్న ఏపి ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ ఏపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపు మేరకు యావత్ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద బీజేపి నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమ ంలో భాగంగా నేడు 10-08-2023 గురువారం ఉదయం 10 గంటలకు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలో నిర్వహించడం జరుగును.కావున పెనుకొండ అసెంబ్లీ ఇంచార్జ్ జి.ఎం.శేఖర్ ఆధ్వర్యంలో రొద్దం బీజేపి కుటుంబ సభ్యులు మరియు గ్రామ సర్పంచ్‌లు ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రోరారు.

## మండలంలో ఘనంగా నా భూమి నా దేశం కార్యక్రమం


నా భూమి నాదేశం కార్యక్రమం దృశ్యం

**అమరావురం,ఆగస్టు 9,ప్రభాతవార్త:** మండలంలో మద్దనకుంట, అమరాపురం, తమడేపల్లి గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నా భూమి నా దేశం కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ మునిస్వామి ఆధ్వర్యంలో మద్దనకుంట నందు నా భూమి నా దేశం కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యందు దేశానికి సేవ సేచిన యుద్ధవీరుల స్మరించడం, శిలాఫలకాల ఆవిష్కరణ,జాతీయ నాయకులను స్మరించడంతో పాటు 75వ స్వాతంత్ర దినోత్సవం పూర్తిచేసుకోన్న సంబర్భంగా 75 మొక్కలు నాటడం పంచమ సూత్రాలతో విద్యార్థులతో పాటు,సచివాలయ సిబ్బంది,స్థానిక సర్పంచ్ గోవిందప్ప,మరియు ఎంపిడిఓ మునిస్వామి సమక్షంలో జాతీయగీత ఆలాపన కార్యక్రమాన్ని విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. అమరాపురం నందు ఏఓ భాస్కర్,తమడేపల్లి యందు గ్రామ కార్యదర్శి మనోహర్ శర్మ,సర్పంచ్ సదానందగౌడ్‌ల సమక్షంలో జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.ఎ.అల్తాఫ్

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ముగింపు వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ఆదేశాలతో 'మేరామట్టి-మేరాదేశ్' కార్యక్రమం వైస్‌ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణ జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉపాధ్యా యులు దివాకర్, విశ్రాంత ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారి వెంకటస్వామి, జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ హాజరయ్యారు. ఈ సందర్భం గా వారుమాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తీ అయినసందర్భంగా స్వాతంత్ర్యంకోసం ప్రాణత్యాగంచేసిన అమరవీరు లను స్మరిస్తూ విద్యార్థులు దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ దేశభక్తి కలిగివుండి సమాజన శ్రేయస్సుకై కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.ఎం.రాజేష్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టు పంటపై రైతులకు అవగాహన సదస్సు


రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుడిబండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో పటు ్టపంటపై సిరి కల్చర్ అధికారు లు రైతులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈసందర్భంగా సిరికల్చర్ శాస్త్ర వేత్త డాక్టర్ ఇబ్రహీం బాషా రైతులకు పట్టుపంటలో తెగుళ్లనివారణకు పలు సూచనలు, సలహాలను రైతులకు అందించారు. తదనంతరం సిరికల్చర్ ఆఫీసర్ చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ. ఈ మధ్య కాలంలో జూన్, జులై నెల నుంచి వాతావరణంలో ఉష్ణోగ్రత తక్కువగా ఉండడం, గాలిలో తేమ శాతం ఎ క్కువగా ఉండడం వల్ల మల్బరీతోటలకు వివిధరకాల చీడపురుగులు ఆశించడానికి అనుకూలంగా ఉందని, ముఖ్యంగా హిందూపురం, మడకశిర, పెనుకొండ ప్రాంతాలలో బ్రాడ్ మైట్ అనే తెగుళ్ల మల్బరీ తోటలను ఆశించి పట్టు రైతులకు నష్టాన్ని కలుగజేస్తుందని కావున అధికారుల సలహాలు, సూచనలు పాటించి ఈ తెగుళ్ల బారి నుంచి పట్టు రైతులు తమ పంటలను కాపాడుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టిఓ సరోజిని, టిఎలు రామాంజినేయులు, ముత్తప్ప, రియాజ్ తదితర రైతులు పాల్గొన్నారు.

## మండలంలో నా భూమి నాదేశం కార్యక్రమం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గుడిబండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండల పరిధి లోని సిసిగిరి, మండలపల్లి, ముత్తుకూరు, కెఎన్ పల్లి గ్రామాలలో ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా నా భూమి నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ రామారావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరుచెట్లను నాటి భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, సర్పంచులు లక్ష్మిదేవికుమార్, డిఎల్ ఎంజారేగౌడ్, ఎపిఓ భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్లు మారేగౌడ్, దాస్, పవిత్ర, శ్రీనివాసులు, పంచాయితీ కార్యదర్శులు అమరేష్, అజయ్, అరుణ, ఫీల్డ్ అసిస్టెంట్లు జయరామ్, తిప్పేస్వామి, హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం ఆందోళనలో తల్లిదండ్రులు


తప్పిపోయిన బాలుడు

**గుడిబండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో నితిన్‌కుమార్ అనే బాలుడు కనబడడం లేదని బాలుడు తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాళ్లపల్లి దళితవాడలో నివాసం ఉంటున్న లక్కప్ప అనే వ్యక్తి తన కొడుకు నితిన్‌కుమార్ (15) కనబడటం లేదని, కదిరేపల్లి సెయింట్ ఆన్స్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడని, గత రెండు రోజుల క్రితం పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత గుర్రపు కొండ గ్రామానికి చెందిన వినయ్‌కుమార్ అనే స్నేహితుని ద్విచక్ర వాహనంలో వెళ్లారని, అప్పటి నుంచి ఇంటికి తరిగి రాలేదని, అబ్బాయి కోసం వినయ్‌కుమార్‌ను అడగగా సరిగా సమాధానం చెప్పలేదని, బంధువులు, చుట్టుపక్కలగ్రామాలలో వెతికినా అబ్బాయి జాడ తెలియరాలేదని, మా అబ్బాయి జాడ కనుగొని న్యాయం చేఆయలని అబ్బాయి తండ్రి ఫిర్యాదు మేరకు గుడిబండ సబ్ ఇన్స్‌పెక్టర్ ముని ప్రతాప్ కేసు నమోదు చేశారు.

## ఇంటింటి సర్వేను తనిఖీ చేసిన ఎలక్టోరల్ అధికారి

- పకడ్బందీగా నిర్వహించాలని బీఎల్ఓలకు సూచన


ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేను తనిఖీ చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటర్ల జాబితా ఇంటింటి సర్వేను బుధవారం ఉదయం నియోజకవర్గ ఎలక్టోరోల్ అధికారి గణప శంకరయ్య తనిఖీ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో పర్యటించిన ఆయన బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడి సర్వేపై ఆరా తీశారు. బీఎల్ఓలు బీఎల్ఏలతో సమన్వయం చేసుకొని ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరు వివరాలను తనిఖీ చేయాల్సి ఉంటుందన్నారు. చనిపోయిన పెళ్లైపోయిన, శాశ్విత వలస వెళ్లినవారు ఉంటే వారి కుటుంబ సభ్యుల నుండి డిక్లరేషన్లు తీసుకోవాలన్నారు. ఎక్కడా విమర్శలకు తావులేకుండా సర్వే పారదర్శకంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ జి.మునీంద్ర, సీనియర్ సహాయకులు యం.బి.సాయిక్రిష్ణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా యం.డి.అమృత్‌రాజ్ బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** ఉరవకొండ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా యం.డి.అమృత్‌రాజ్ బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా ప్రస్తుతం పనిచేస్తున్న కె.వరలక్ష్మి తిరిగి సత్యసాయి జిల్లా బత్తలపల్లికు బదిలీ అయినట్లు సమాచారం. ఇక్కడ రెగ్యూలర్ ఎంపీడీఓగా పనిచేస్తున్న సమయంలో యం.డి.అమృత్‌రాజ్ డెప్యూటేషన్‌పై జిల్లా పరిషత్ అదనపు సీఈఓగా బదిలీ అయ్యారు. అయితే రెండు నెలల క్రితం జరిగిన బదిలీల్లో జిల్లా పరిషత్‌కు మరో కరిని అదనపు సీఈఓగా నియమించిన క్రమంలో అప్పటికే ఆ స్థానంలో కొనసాగుతున్న యం.డి.అమృత్‌రాజ్ రిలీవింగ్ విషయంలో వివాదం నడిచింది. దీంతో ఆయన్ను బాధ్యున్ని చేస్తూ ఉన్నతాధికారులు సస్పెండ్ చేయగా తన సస్పెన్షన్ అన్యాయమని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ తీర్పు వెలువరించింది. దీంతో ఆయన తన రెగ్యూలర్ స్థానమైన ఉరవకొండ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టడానికి మార్గ సుగమం అయింది. ఈక్రమంలోనే ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టారు.

**నా మట్టి-నా దేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి :** ఉరవకొండ గ్రామ పంచాయతీలో ఉదయం 10 గంటలకు జరిగే నా మట్టి-నా దేశం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ కోరారు. క్లాకటవర్ నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించి ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బంది తరలిరావాలని కోరారు.

## పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో అమృత్ వాటిక నిర్మాణం

- మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు


పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన అమృత వాటిక కార్యక్రమం దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త :** మేరా మట్టి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిన్న ముష్టూరు గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.సులోచన నేతృత్వంలో అమృత్ వాటిక నిర్మాణం కార్యక్రమం జరిగింది. పెన్నహోబిళంలోని ప్రభుత్వ నర్సరీ నుండి మొక్కలు తీసుకొచ్చి నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అమృత్ వాటికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ, ట్రిపుల్ యియియి శాఖాధిపతి వై.సురేష్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ వెంకటేష్‌నాయక్, అధ్యాపకులు జెడ్.మోసెస్ రవీంద్రనాథ్, జి.రాజేష్, జి.రాజ్‌కుమార్, పి.రామానాయుడు, సి.వి.చైతన్యరెడ్డి, ఎస్.అలీహాప్ హుసేన్, కె.ధనలక్ష్మి, వి.ప్రేమలత, బి.శ్రావణ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్ల గ్రామంలో పొలంబడి

- రైతులు అవగాహన కల్పించిన ఏడీఏ, ఏఓ


రాకెట్ల గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాత వార్త :** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని రైతు పోతప్ప చెందిన వేరుశెనగ పొలంలో బుధవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ పద్మజ, ఏఓ శుభకర్ మాట్లాడుతూ పొలంబడి ప్రయోగంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడంతోపాటు రసాయనాలులేని పంటలను అందించిన వారవుతామన్నారు. గురువారం నుండి పంట నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందని రైతులు వేసిన పంటలను ఆర్బీకేల్లో నమోదు చేసుకోవాలని తద్వారా భవిశత్తులో ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందడానికి వీలుంటుందన్నారు. అంతకు ముందు మోపిడి, రాకెట్ల గ్రామాల్లోని ఆర్బీకేలను తనిఖీ చేసిన ఏడీఏ, ఏఓలు రైతులతో ముఖాముఖి నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం 80శాతం రాయితీతో ఇస్తున్న ప్రత్యామ్నాయ పంటల విత్తనాల కోసం ఆర్బీకేల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కావలసినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల గ్రామ సర్పంచ్ డి.శివమ్మ, మాజీ సర్పంచ్ యం.అశోక్‌కుమార్, ఆర్బీకేల సిబ్బంది రాంమూర్తి, పరిమళ, గోపాల్‌నాయక్, వైసీపీ నాయకులు దయ్యాల నాగరాజు, రైతులు నెట్టం సురేష్, తలారి వన్నూరప్ప, పఠాన్‌బాష, శ్రీనివాసులు నాయక్, ఓబుళప్ప, ఎల్లప్ప, రాజ్‌కుమార్, లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహారం, పెరటి తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం

**గుడిబండ, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో ఎపి మాస్, వైఎస్ఆర్ క్రాంతి పథం వారు సంయుక్తంగా 5 గ్రామాల మహిళా సంఘం లీడర్లకు, మహిళా రైతు సంఘం సభ్యులకు పోషక ఆహారం, పెరటి తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటిముందు ప్రదేశంలో సేంద్రీయ ఎరువులతో కూరగాయలు, ఆకుకూరలు పండించుకుని మంచి పోషకాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిమాస్‌ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు, హెల్త్ అండ్ న్యూట్రీషన్ ప్రాజెక్టు మేనేజర్ భవాని,సత్యనారాయణ, రీజనల్ కోఆర్డినేటర్, ఎపిఎం ముత్యాలప్ప, ఎఫ్పీఓసిసి దేవరాజు, సీసీలు చౌడమ్మ, సద్యోజాత, రైతు మిత్ర, ప్రవీణ్, గ్రామ సర్పంచ లీడర్లు ఆనిమేటర్లు హాజరయ్యారు.

07ATP09_07ATP09.qxd 09-08-2023 PM 10:51 Page 1



## నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండలంలోని తలారిచెరువు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు హరినాథ్‌రెడ్డి తండ్రి చిన్నరెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిలు గ్రామానికి చేరుకుని చిన్నరెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమావేశం



సమావేశమైన భోజన పథకం కార్మికులు

**పుట్లూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బుధవారం మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యావసరవస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని పిల్లలకు ఇచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదన్నారు. కార్మికులకు పని భారం ఎక్కువైందన్నారు. వేతనాలు పెంచాలన్నారు. గతంలో ఇచ్చిన వంటపా త్రలు సరిగా లేవని, వంటగదులు సరిగా లేవన్నారు. వెంటనే మెనూ చార్జీలు పెంచడంతో పాటు కార్మికుల వేతనాలు పెంచి కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎండిఎం కార్మికులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఉమాగౌడ్, జిల్లా నాయకులు సూరి, వెంకటచౌదరి, సుధీర్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్యపరీక్షలు



గర్భవతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బుధవారం వైద్యాధికారులు డాక్టర్ కీర్తన, డాక్టర్ నాగసాయిశ్రీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 42 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి స్కానింగ్ చేశారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు తదితర విషయాలను వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ప్రభుతాసుపత్రిలో జరిగే ప్రసవాల యొక్క ప్రాముఖ్యత గురించి, రక్తహీనత కలిగిన గర్ భవతులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం నేరమన్నారు. మిషన్ ఇంద్రాధనుష్, రెండవ కాన్పులో 1-4-2022 తరువాత ఆడపిల్ల వున్న వారికి ప్రభుత్వ సహాయం అందుతుందన్నారు. గురువారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. వైద్యపరీక్షలకు హాజరైన గర్భవతులకు వినాయక స్వీట్స్ బేకరీ నారాయణరెడ్డి భోజన వసతిని ఏర్పాటు చేశారు. ఈ కార ్యక్రమంలో పిహెచ్ఒ లక్ష్మినారాయణమ్మ, ఎంపిహెచ్ఇఒ వీరనారాయణ, సిహెచ్ఒలు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్లు విడుదల



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో డాక్టర్ లోకేష్‌కుమార్, ఎంఇఒ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో బుధవారం నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 పరమేశ్వర్‌రెడ్డి, సిహెచ్ఒ మధుకుమార్, ఎఎన్ఎం శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయపార్టీ నాయకులతో సమావేశం



సమావేశమైన దృశ్యం

**పుట్లూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రాజకీయపార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తహశీల్దార్ పేర్కొన్నారు. ఇందులో ఇంటింటికి తిరిగి సర్వే గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి పార్టీకి సంబంధించినటువంటి బిఎల్ఒను నియమించాలని పార్టీ ప్రతినిధులకు తెలియచేశారు. ఈ సమావేశంలో వైసిపి, టిడిపి, సిపిఎం, కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 7 మంది జూదరుల అరెస్ట్

**యాడికి, ఆగస్టు 9 ప్రభాతవార్త**

యాడికి గ్రామ శివారులో జూదమాడుతున్న వారిని బుధవారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న మహేష్, హనుమంతు, నవీన్, రాములతో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 10,200 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసులు పవన్‌కుమార్‌రెడ్డి, రామాంజిరెడ్డి, చాంద్‌బాష, భూపతి, మహేష్, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామాన్ని ప్రశాంతంగా ఉండనీయండి

**-ఉత్తమ గ్రామసర్పంచు ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత కావేరి శ్రీరామ్‌రెడ్డి**



మాట్లాడుతున్న శ్రీరామ్‌రెడ్డి, హాజరైన గ్రామస్తులు

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మా గ్రామాన్ని ప్రశాంతంగా వుండనీవాలని ఉత్తమ గ్రామసర్పంచు ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత కావేరి శ్రీరామ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కావేరిసముద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ తమ గ్రామాన్ని రాజకీయ ద్వేషాలకు, ఘర్షణలకు తావు లేకుండా ప్రశాంతంగా వుండేలా చూడాలని ఆయన కోరారు. తాడిపత్రి టిడిపి మాజీ ఎమ్మెల్యే మీ నాన్న ఏమన్నా స్వాతంత్ర్య సమరయోధుడా అని అవమానించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పీర్లపండుగను పురస్కరించుకుని కొందరు వ్యక్తుల చేత ఘర్షణ వాతావరణం ప్రజల్లో వచ్చేలా రాజకీయం చేస్తున్నారన్నారు. నేనెప్పుడూ కావేరిసముద్రం ప్రజలు ఘర్షణ వాతావరణం కాకుండా విద్య, వైద్యరంగంలో ముందుండాలనే తపనతో పనిచేస్తున్నానని నేను కులమతాలకు అతీతంగా ప్రజల సేవలో వున్నానని నేను చేసిన మంచి కార్య క్రమాల వల్ల ఉత్తమ సర్పంచు అవార్డు అబ్దుల్‌కలాం చేతుల మీదుగా అందుకున్నానన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు మా గ్రామంలో పూర్వకాలం మాదిరిగానే రాజకీయం చేస్తూ గొడవలకు మార్గదర్శకంగా నిలుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే తమకు ఎంతో ముఖ్యుడని మమ్ములను దృష్టిలో వుంచుకుని మా గ్రామాన్ని ఇబ్బంది పెట్టవద్దని ఆయన కోరారు. ఇలాంటి రాజకీయాలను ప్రోత్సహిస్తే మీరు మా గ్రామాన్ని ఇబ ్బంది పెడితే ఈ గ్రామం వదిలిపెట్టి వేరే చోట నుండి కార్యక్రమాలు కొనసాగిస్తామని నా వల్ల నా గ్రామాన్ని ఇబ్బంది పెట్టవద్దని ఆయన కోరారు. కావేరిసముద్రం గ్రామ చిత్రపటంలో కావేరిసముద్రం వుంటుందని ఇప్పుడు రాజకీయ లబ్ది కోసం మా గ్రామంలో కక్షలు, గొడవలకు తావు లేకుండా చూడాలని రాజకీయ నాయకులను వేడుకున్నారు. నేను మంచి చేసే ఉద్దేశ్యంతోనే ఈ గ్రామంలో వున్నానని నేను వుండడం వల్ల మీకు ఇబ్బందిగా వుంటే ఈ గ్రామం వదిలిపెట్టి వెళతానని కావేరి శ్రీరామ్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యువత మంచి మార్గంలో వెళ్లాలని, కావేరిసముద్రం యువత పది మందికి మార్గదర్శకంగా వుండాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార ్యక్రమంలో గ్రామ సర్పంచుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జె.సి అశ్మిత్‌రెడ్డి విస్తృత పర్యటన

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**



గ్రామస్తులతో మాట్లాడుతున్న జె.సి అశ్మిత్‌రెడ్డి

మండలంలో తెలుగుదేశం పార్టీ తాడిపత్రి నియోజకవర్గం ఇన్‌చార్జ్ జె.సి అశ్మిత్‌రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళుతూ ప్రజల యోగక్షేమాలు, వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జె.సి అనుచరులు, అభిమానులు, గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచు ఉప ఎన్నికలకు రెండు నామినేషన్లు

**పెద్దపప్పూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**



నామినేషన్ అందచేస్తున్న దృశ్యం

మండలంలోని దేవునిఉప్పలపాడు గ్రామ పంచాయతీ సర్పంచు ఉప ఎన్నికలకు సంబంధించి రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి జిలానిబాష తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచు ఉప ఎన్నికల నామినేషన్ల కార్యక్రమంలో బుధవారం గ్రామానికి చెందిన కాటమయ్య, అశ్వత్థ వేర్వేరుగా నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందచేశారు. గ్రామ సర్పంచు బిసి జనరల్‌కు కేటాయించిన సంగతి తెలిసిందే. రెండు నామినేషన్లు వైసిపి సానుభూతిపరులవే కావడం విశేషం. మరో రోజు నామినేషన్లకు అవకాశం వుండడంతో టిడిపి సానుభూతిపరులు నామినేషన్లు వేస్తారని మండలంలోని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, గార్లదిన్నె సింగిల్‌విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ-1వవార్డు మెంబర్ స్థానానికి వైసిపి తరుపున ధర్మవరం అనురాధ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాన్ని అధికారులకు అందచేశారు.

## పంచప్రాణ్ ప్రతిజ్ఞ కార్యక్రమం

**యాడికి, ఆగస్టు 9 ప్రభాతవార్త**



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో ఎంపిడిఒ లక్ష్మినారాయణ, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం మేరీ మట్టి - మేరీ దేశ్, పంచప్రాణ్ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించడంలో నా వంతు కృషి చేస్తానని బానిస మనస్తత్వం నుండి విముక్తి పొందేందుకు సర్వదా కృషి చేస్తానని నా దేశం యొక్క గొప్ప వారసత్వ సంపదను చూసి గర్విస్తూ వాటి అభ్యున్నతికి ఎల్లప్పుడూ పాటు పడతానని దేశం ఐక్యత, ఐకమత్యం కొరకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల స్ఫూర్తితో దేశాన్ని రక్షించడం గౌరవించడం అభివృద్ధి చేయడం కొరకు అంకితం అవుదామని ప్రమాణం చేశారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని వారు సూచించారు.

# ఆరాచక పాలనకు అంతిమ ఘడియలు

**- ప్రజా స్వామ్య పరిరక్షణకు పోరాటం చేస్తున్న చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తారా ?**

**- ధ్వజమెత్తిన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వ నిరంకుశ, అసమర్థ, అరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పల్లె మాట్లాడుతూ... నాలుగు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలన అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు, మహిళలపై మానభంగాలు, దోపిడీలే లక్ష్యంగా సాగుతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నాయకులు భూ దందా, మైనింగ్, ఇసుక దోపిడీ, మద్యం మాఫియా రాజ్యమేలుతోందన్నారు. ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం, వారిపై దాడులు చేయడం, వారి భూములను ఆక్రమించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆపివేయడం వంటి కవ్వింపు చర్యలు చేపడుతున్నారన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణకు అనునిత్యం పాటు పడుతున్న చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించడంపై పల్లె తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక విదానాలను ఖండించడం, పోరాటం చేయడం, ప్రజలకు తెలియచేయడం ప్రతిపక్ష పార్టీల ప్రధాన ప్రాత అన్నారు. ఇందులో భాగంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగట్టేందుకు ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, యువనేత లోకేష్‌బాబులు యాత్రలు చేపట్టారన్నారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర, బాబు యుద్ధబేరి యా త్రలకు ఎక్కడలేని ఆంక్షలు విధించి యాత్రకు అడగడుగునా ఆటంకం కలిగించడం నియంత పాలనకు నిదర్శనం అన్నారు. జగన్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశాడన్నారు. టిడిపి ప్రభుత్వం ప్రారంభించిన ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో రైతులకు జరిగిన అన్యాయంపై ఎలుగెత్తి చాటేందుకు వస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు యాత్రకు ఆటంకం కలిగించి అడ్డుకోవడం జగన్ ఆసమర్థతకు నిదర్శనం అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల సందర్శనకు చంద్రబాబు చేపట్టిన యుద్ధబేరి యాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక వైసిపి నాయకులు కాన్వాయ్‌పై దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. అంతే కాకుండా చంద్రబాబు రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారంటూ నేరపూరిత కుట్ర, హత్యాయత్నం కేసులు బనాయించడం ఇతర టిడిపి నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, షర్మిలమ్మలు పాదయాత్రలు, ఓదార్పు యాత్రలకు ఎలాంటి భంగం కలగకుండా, ఆంక్షలు విధించకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి రక్షణ కల్పించామన్న సంగతి మననం చేసుకోవాలన్నారు. ఒక ఫ్యాక్షనిస్టు ముఖ్యమంత్రి కావడం వల్లే రాష్ట్రంలో ఇంతటి విపత్కర పరిస్థితులు దాపురించాయన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజలే నిర్ణేతలని వైసిపి పాలనను గమనిస్తున్నారన్న సంగతి గుర్తించుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, నాయకులు సాంబశివారెడ్డి, అంజన్‌రెడ్డి, నారపరెడ్డి, ఆర్ఎంపి క్రిష్ణమూర్తి, కంచి సురేష్, గంగాధర్‌నాయుడు, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి - నా దేశం



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపిడిఓ శకుంతల

**నల్లచెరువు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఒరువాయి గ్రామ సచివాలయ దేవుడిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ నందు, కె.పూలకుంట నందు నా భూమి నా దేశం కార్యక్రమం బుధవారం ఎంపిడిఒ శకుంతల గ్రామ సర్పంచ్ పంచరత్నమ్మ, సచివాలయ సిబ్బంది కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నా భూమి నా దేశం తల్లికి సంస్కారం అమరవీరులకు వందనం శిలాఫలకం ను ఆవిష్కరించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ 75వ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా నా భూమి నా దేశం అమరవీరుల వందనం కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాలలో నాలుగు రోజుల పాటు జరుపుకోవాలని దీని ముఖ్య ఉద్దేశ ్యమని ఏమనగా మన దేశంలో దేశభక్తి అనేది చాలా మందికి తెలియకుండా పోతుందని మన దేశం కోసం పోరాడిన నాయకులు,ఆర్మీ జవానులు వారిని స్మరించుకోవాలని, చిన్న పిల్లలకు తెలియకుండా పోతోందని అందుకు అందరూ ప్రతి వారి వారి సచివాలయ పరిధిలో ఉన్నటువంటి సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లతో గ్రామ ప్రజలు కలిసి స్వతంత్ర దినోత్సవం 4 రోజుల ఉన్నందున వాటికి గుర్తుగా ప్రతి గ్రామ సచివాలయాలలో 75 మొక్కలు ప్రతి ఒక్కరూ నాటాలని స్వతంత్ర కోసం పోరాడిన భకు _లకు స్మరించుకుంటూ దేశ నాయకులు చేసినటువంటి త్యాగాలను వివరించారు. అదేవిధంగా టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్ మాట్లాడుతూ నా భూమి నా దేశం కార్యక్రమం ప్రతి ఒక్కరూ 4, 5 రోజుల పాటు పండుగ వాతావరణంలో జరుపుకోవాలని ప్రతి గ్రామంలో శిలాఫకాన్ని ఏర్పాటు చేసుకోవాలని , స్వతంత్ర వేడుకలు 75 సంవత్సరాలు పూర్తి కాబోతున్న సందర్భంగా గ్రామంలో రిటైర్డ్ అయిన ఆర్మీ జవాన్‌లను ఎవరైతే ఉన్నారో వారిని ఆహ్వానించి సన్మానించుకోవాలని, స్వతంత్రం కోసం పోరాడిన వారిని స్మరించుకుంటూ వారి త్యాగాలను ప్రసంగించుకోవాలని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాద్యతగా విధులు నిర్వర్తిస్తూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంఛాయతీ సెక్రటరీ వసుంధర, ఎపిఒ మంజుల, ఎంపిటిసి లక్ష్మి, సద్దపల్లి సుమియా, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు, ఉపాధి వెలుగు సిబ్బంది, పలుశాఖలు పాల్గొన్నారు.

## కార్యకర్తలను పరామర్శించిన అత్తార్

**తనకల్లు, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



పెద్ద నాగప్ప యోగక్షేమాలు తెలుసుకుంటున్న అత్తార్

మండల కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మారపు పెద్దనాగప్ప గుండె సంబంధించిన జబ్బుతో బాధపతున్నట్లు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, ప్రభుత్వ విప్ టిడిపి కార్యకర్తను పరామర్శించడం జరిగింది. అనంతరం వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అత్తార్ చాంద్‌బాషాతో పాటు టిడిపి నాయకులు అబ్దుల్ కలాం, టిడిపి మాజీ మండల కన్వీనర్ నాగేంద్రప్రసాద్, తనకల్లు మార్కెట్‌యార్డ్ మాజీ డైరెక్టర్ ఆనంద్, కుమారస్వామిరెడ్డి, ఈతోడు గంగాధర, జనార్ధన్, కదిరి మాజీ కౌన్సిలర్ శంకర్, మస్తాన్, బాపనపల్లి బాబు, బాలకృష్ణ, నరేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల కోసం నామినేషన్ల స్వీకరణ

**యాడికి, ఆగస్టు 9 ప్రభాతవార్త**



నామినేషన్ పత్రాలను అందచేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశపు భవనంలో బుధవారం ఆయా గ్రామాల వార్డు మెంబర్ల ఎన్నికల్లో భాగంగా 7 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల అధికారి ఇఒఆర్‌డి వెంకటేష్ తెలిపారు. యాడికి పంచాయతీ పిన్నేపల్లి గ్రామం నుండి శ్రీరాములు మురళి, శివకేశవ్, వెంగన్నపల్లి గ్రామంలో మధుసూదన్‌రెడ్డి, రాయలచెరువు గ్రామం మొక్కల రేవతి, నగరూరు గ్రామం వెన్నపూసల విజయ్‌కుమార్‌రెడ్డి, జోగిరెడ్డి నాగేశ్వర్‌రెడ్డిలు తమ నామినేషన్లు అందచేసినట్లు ఎంపిడిఒ లక్ష్మినారాయణ తెలిపారు.

## మన భూమి.. మనదేం.. శిలాఫలకం ఆవిష్కరణ

**బ్రహ్మసముద్రం, ఆగస్టు 9 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో మన భూమి.. మనదేశం.. కార్యక్రమంలో భాగంగా శిలాఫలకం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామానికి చెందిన సచివాలయం కన్వీనర్ కె.నాగేంద్రప్ప, మంజునాథ్, జయరాములు, ఇన్‌చార్జ ఎపిఒ అవినాష్, టెక్నికల్ అసిస్టెటలు, పండరీష్, లావణ్య, మహిళా పోలీస్ శ్యామల, ఇంజినీ రింగ్, అసిస్టెంట్ వర్షిత, ఫీల్డ్ అసిస్టెంట్ తిప్పేస్వామి పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## తాను నున్నానంటూ... ధైర్యం చెబుతూ...

**- పలు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన పల్లె**

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 9, ప్రభాతవార్త**



ఆర్థిక సాయం చేస్తున్న పల్లె

పలు కారణాలతో బాధపడుతున్న కుటుంబాలకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తాను ఉన్నానంటూ ధైర్యం చెబుతూ బాసటగా నిలిచారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి టిడిపి కార్యకర్తల ఇళ్లకు వెళ్లి పల్లె పరామర్శించారు. మహమ్మదాబాద్ క్రాసింగ్‌లోని నాయకుడు చెరువు రవీంద్రారెడ్డి తల్లి ప్రభావత్మ వైకుంఠ సమారాధనకు హాజరయ్యారు. కర్మకాండలో పాల్గొని పూజలు నిర్వహించి ప్రభావతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గౌరాపురం గ్రామానికి చెందిన చెందిన నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. నరేష్ కుటుంబాన్ని పరామర్శించి రూ 15వేలు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటానన్నారు. అదే గ్రామానికి చెందిన ఈశర్వప్ప అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి వైద్యచికిత్సల కొరకు రూ 5 వేలు అందచేశారు. వేమారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆశోక్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అతన్ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. రూ 5 వేలు ఆర్థిక సాయం చేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, ప్రధాన కార్యదర్శి పీట్ల సుధాకర్, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంజినప్ప, నాయకులు రమణారెడ్డి, రాజారెడ్డి, బోనాల రామాంజినేయులు, బ్రహ్మనందరెడ్డి, చర్మాల సురేష్, ఆంజనేయులు, ఆంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, నారపరెడ్డి తదితరులు ఉన్నారు. అంతకు ముందు కొండకమర్లలో ఇంటింటికి తిరిగుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార ్యక్రమంలో నాయకులు బడిశం రామాంజినేయులు, ఆర్ఎంపి జాకీర్‌అహమ్మద్, సన్నగాళ్ల గంగాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్ల సంక్షేమం లక్ష్యం

**- కొండకమర్ల వడ్డెర్ల సంఘం గ్రామ కమిటీ ఎంపిక**



నూతన కార్యవర్గ సభ్యులతో మల్లెల జయరాం

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

వడ్డెర్ల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం స్పష్టం చేశారు. మండలంలోని శేషయ్యగారిపల్లిలో బుధవారం కొండకమర్ల గ్రామ వడ్డెర సంఘం కమిటీని మల్లెల జయరాం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శేషయ్యగారిపల్లికి చెందిన మహేష్, ఉపాధ్యక్షుడిగా అజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్, కార్యదర్శిగా చెన్నకేశవులు, కార్యవర్గ సభ్యులుగా రవి, గంగులప్ప, పెద్ద కేశవ, ఆదినారాయణ తదితరులతో కూడిన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపికచేశారు. ఈ సందర్భంగా మల్లెల మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వడ్డెర్లు వెనుకబడ్డారన్నారు. వడ్డెర్లలో చైతన్యం తీసువచ్చే దిశగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వడ్డెర్లు చట్టసభల్లో ప్రవేశమే లక్ష్యంగా ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆర్ఎంపి కిష్ట, జిల్లా కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీ చేయండి లేదా సెలవుపై వెళ్లిపోండి

**కదిరి, ఆగస్టు 9,ప్రభాతవార్త**

క్రింది స్థాయి సిబ్బంది పనితీరును పర్యవేక్షి ంచి సమస్యల పరిష్కారానికి ముందు ఉండాల్సిన మండల అభివృద్ధి అధికారి,అభివృద్ధికి అటంకంగా మారి విధులకు దుమ్మా కొడుతున్నాడని,డ్యూటి అయిన చేయండి సెలవుపై అయినా వెళ్లండని ఎంపిడిఒకు మండల సర్వ సభ్య సమావేశంలో జడ్పికోఆప్షన్ మెంబర్ ఫయాజ్ అలి నిలదీశారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాతం జగన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో జడ్పికోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ వారం రోజుల నుంచి విధులకు రాకా అభివృద్ధికి,సిబ్బందికి ఎంపిడిఒ సమస్యగా మారారని పద్దతి మిర్చుకోని అందరికీ అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తానని సమావేశంలో సభ్యులందరికి హామీ ఇవ్వాలని లేనిపక్షంలో జడ్పి సీఈఒ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోనేల చూస్తామని తెలిపారు.దీనిపై ఎంపిడిఒ వివరిస్తూ ఇకముందు ఎవరికి ఎప్పుడు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటానని వివరించడంతో సమావేశం ప్రారంభమైంది.మండల అభివృద్ధి,సమస్యలపై చర్చించారు.గాండ్లపెంట మండలం ఎత్తు ప్రాంతంలో ఉండడం వల్ల హంద్రీనివా కాలవ ఏర్పాటు సాధ్యం కాకపోవడంతో పంపింగ్ సిస్టం ద్వారా 29 చురువులకు నీరు అందించడమే ధ్యేయంగా ఎస్టిమేషన్ తయారుచేశామని,అడ్మినిస్ట్రేషన్ మంజూరు కాగానే సర్వే చేసి పనులు ప్రారంభించాల్సి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణానాయక్,తహశీల్దార్ హమీద్ భాషా,సర్పంచులు శాంతమ్మ,సుధాకర్,ఎంపిటిసి సోము,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

**యల్లనూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని పోస్టల్ వీధిలో నివాసం వుంటున్న తమ్మినేని లక్షమ్మ అనే మహిళ మెడలోని 3 తులాల బంగారు గొలుసును బుధవారం జయరాముడు అనే వ్యక్తి లాక్కుని పరారైనట్లు బాధితురాలు తెలిపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

